తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్
ఆదివారం
14, జూన్, 2026

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల నిలువు దోపిడి




- బడులు తెరవకముందే తల్లిదండ్రుల జేబులపై దండయాత్ర
- అనుమతులు ఒకటవ తరగతికి... బోధన పదో తరగతి వరకు
- పనిచేయని అధికారుల ఆదేశాలు జోరుగా పుస్తకాలు.. యూనిఫాంల విక్రయం
- కనీస సౌకర్యాలు లేకుండానే పాఠశాలలు
- తనిఖీలకు దూరంగా విద్యాశాఖ అధికారులు
- కఠిన చర్యలు లేక రెచ్చిపోతున్న యాజమాన్యాలు
- పిల్లల చదువుల కోసం అప్పులు.. తాకట్టుల బాటలో కుటుంబాలు..
- ఈ నెల 15 నుంచి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం




**కోహిర్, జూన్13 (జనంసాక్షి):** పాఠశాలల సంఖ్య ఎడాపెడా పెరుగుతున్నాయి. గల్లీగల్లీలో ప్రైవేటు విద్యా సంస్థలు వెలుస్తున్నాయి. ప్లేస్కూల్ అంటూ కొందరు.. ప్రైమరీ స్కూల్ పేరిట మరికొందరు.. హైస్కూల్ అంటూ ఇంకొందరు పాఠశాలలు ప్రారంభిస్తున్నారు. చాలా ప్రైవేటు పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందని ద్రాక్షగా మారింది. కనీస సౌకర్యాలు లేకుండానే చాలా ప్రైవేటు బడులు నడుస్తున్నాయి. అర్హత లేని ఉపాధ్యాయులతో బోధన కొనసాగిస్తూ దండిగా ఆర్జిస్తున్నాయి. నోటుపుస్తకాలు.. పాఠ్యపుస్తకాలు.. యూనిఫాం ఇలా అన్నింటిని తమ వద్దనే కొనుగోలు చేయాలని విద్యార్థులపై ఒత్తిడి చేస్తూ భారీగా దోపిడీకి పాల్పడుతున్నారు. ప్రైవేటు దోపిడీని అడ్డుకునేందుకు విద్యాశాఖ జారీ చేస్తున్న ఆదేశాలు ఏమాత్రం ఫలితం ఇవ్వడం లేదు. ఈ నెల 15 నుంచి నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న పాటశాలలు

**కనీస సౌకర్యాలు కరవు..**

అన్ని ప్రైవేటు పాఠశాలలు ఇష్టారీతిన ఫీజులను పెంచారు. కేజీ తరగతులకు కనిష్ఠంగా రూ.25 వేలు వసూలు చేస్తున్నారు. ఉన్నత తరగతులకు గరిష్టంగా రూ.30 వేల వరకు వసూలు చేస్తున్నారు. కొన్ని కార్పొరేట్ పాఠశాలల్లో అయితే రూ.50 వేల వరకు ఫ్రీ జులను వసూలు చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ విషయంలో విద్యాశాఖ పూర్తిగా విఫలమవుతోంది. వాస్తవానికి ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ఫీజులను ఖరారు చేయాల్సి ఉంది. ఈ తరహా ఫీజుల ఖరారు ఏ పాఠశాలలో కూడా లేకపోవడం గమనార్హం. ప్రైవేటు విద్యా సంస్థలలో కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం విశేషం. ఆట స్థలం.. సరిపడా మూత్రశాలలు, మరుగుదొడ్లు, తరగతులలో ఫ్యాన్లు కూడా లేకుండా ప్రైవేటు పాఠశాలలను కొనసాగిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో సౌకర్యాలకు సంబంధించి విద్యాశాఖ ఏ నాడూ తనిఖీలకు వెళ్లకపోవడం విశేషం, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల బ్యాగు బరువుకు సంబంధించి కూడా ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రాథమిక తరగతి విద్యార్థులు 15 కిలోలు.. ఉన్నత పాఠశాల విద్యార్థులు 20 కిలోల బరువు బ్యాగులతో పాఠశాలకు వెళుతున్నారు.


మేము కొట్టినట్లు చేస్తాం.. మీరు దెబ్బ తగిలినట్లు నటించాలి అన్నట్లు విద్యాశాఖ.. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల మధ్య బంధం కొనసాగుతోంది. ఆదేశాలు జారీ చేయడం మినహా విద్యాశాఖ ఎలాంటి చర్యలకు దిగడం లేదు. దీంతో ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు ఇష్టారీతిన రెచ్చిపోతున్నాయి. కఠిన చర్యలు లేకపోవడంతో యాజమాన్యాలది ఆడింది ఆట, పాడింది పాటగా మారింది. ప్రైవేటు పాఠశాలలపై ప్రతికూల కథనాలు వచ్చే ప్రతీసారి కొందరు విద్యాశాఖ అధికారులు మామూళ్ల పండగ చేసుకుంటున్నారు తప్ప ఎలాంటి చర్యలకు దిగడం లేదనే విమర్శలు ఉన్నాయి.

# చాకరిమెట్లలో జడ్జి హేమలత పూజలు



**శివ్వంపేట, జూన్ 13 (జనంసాక్షి):** చిన్నగొట్టిముక్ల గ్రామ శివారులోని స్వయంభూ శ్రీ సహకార ఆంజనేయ స్వామివారిని శనివారం నర్సాపూర్ జడ్జి హేమలత దేవాలయంలో స్వామి వారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారికి పంచామృత అభిషేకం, నాగవల్లి దళర్చన చందన పూజలు చేసి స్వామి వారికీ మొక్కలు చెల్లించుకున్నారు. ఆ తర్వాత రామాలయంలో సీత సమేత రామచంద్రుడిని, వ్రత మండపంలో కొలువైన మహా గణపతి సరస్వతి, సత్యనారాయణ స్వామి, రామ పరివారం, సాయి బాబా దేవదామూర్తులను దర్శించుకున్నారు. అంతకుముందు అర్చకులు జడ్జికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలోకి తోలుకొని వచ్చారు, పూజలు ముగిసిన తర్వాత ఆమెను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి, ఆశీర్వచనం అందజేశారు. అలాగే శనివారం శని త్రయోదశి రెండు కలిసి రావడంతో ఉమ్మడి జిల్లాలోని సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాలతో పాటుగా హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి సన్నిధికి విచ్చేసి దేవాలయంలో స్వామివారి దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా భక్తులు దంపతుల వారీగా వ్రత మండపంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను పెద్దసంఖ్యలో ఆచరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ, ఈవో సారా శ్రీనివాస్, అర్చకులు శాస్త్రుల దేవదత్తు శర్మ, శాస్త్రుల చరణ్ శర్మ, దేవిశర్మ, ప్రభురాజాశర్మలతో పాటు సిబ్బంది, భక్తులు ఉన్నారు.

# రేపు శక్తిపీఠంలో అమావాస్య పర్వదిన పూజలు



**శివ్వంపేట, జూన్ 13 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రం శివ్వంపేట మండల కేంద్రంలో ప్రచండ శక్తిగా వెలుగొందుతున్న శ్రీబగలాముఖీ అమ్మవారు. అటువంటి శక్తి స్వరూపిణి అనుగ్రహముతో ఉపావాసకులు శాస్త్రుల వేంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో సోమవారం సోమావతి అమావాస్యా పర్వ ధినోత్సవాన్ని పురస్కరించుకొని అమ్మవారికి సోమవారం ఉదయం 9 గంటల నుంచి మహా పూజా, మహామంత్రహవనము జరుపబడుతుంది. ఈసందర్భంగా అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ యాగ క్రతువుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హవనం చేయదలచిన వ్యక్తులు, భక్తులు తప్పనిసరిగా పురుషులు పంచ, ఉత్తరీయం, స్త్రీలు సాంప్రదాయ వస్త్రములు ధరించి రావలెనన్నారు. శ్రీబగలాముఖీశక్తిపీఠం ఈ పూజాధి కార్యక్రమాలలో పాల్గొనే భక్తులందరికీ పబ్బాస్వరూప రమేష్ గుప్తా దంపతులు వారి తల్లిదండ్రులు దివంగత పబ్బా రామవ్వ అంజయ్య గుప్తా దంపతుల జ్ఞాపకార్ధంగా భక్తులకు అన్నదానం చేస్తారన్నారు.

# ఘనంగా ప్రపంచ సైకిలింగ్ దినోత్సవం




**మక్తల్, జూన్ 13 (జనంసాక్షి) :** ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఖేలో ఇండియా, తెలంగాణ సైకిలింగ్ అసోసియేషన్ ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్, ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో ప్రపంచ సైకిల్ దినోత్సవంను పురస్కరించుకొని శనివారం మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి పురవీధుల గుండా ఘనంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సైకిల్ ర్యాలీని మక్తల్ మున్సిపల్ చైర్పర్సన్ వాకిటి మానస జెండా ఊపి ప్రారంభించారు. అనంతరము కొత్త గార్లపల్లి రోడ్డులో బాలికలకు, మహిళలకు 5 కిలోమీటర్లు 10 కిలోమీటర్లు సైకిల్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారికి మెరిట్ సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఎస్సై రేవతి, డివైస్ ఓ వెంకటేష్ శెట్టి, సైకిలింగ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ మణికంఠ గౌడ్ జి. శివకుమార్, చిన్న అనుమంతు పిడీ,పీఈటిలు విష్ణువర్ధన్, ఈశ్వర్, మీనా కుమారి, రేణుక ,విశాలి, అమ్రేష్, దామోదర్, త్రివేణి, చంద్రకళ, వెంకటేష్, నవీన్, బాల్ రెడ్డి, కావలి ప్రవీణ్, మెడికల్ టీం మంజుల, జయమ్మ, 200 మంది మహిళలు, బాలికలు పాల్గొన్నారు.

# 14న నల్ల పోచమ్మ అమ్మవారి బండ్ల ఊరేగింపు



**మెదక్, మున్సిపాలిటీ జూన్ 13 (జనంసాక్షి) :** మృగశిర కార్తెల సందర్భంగా మెదక్ పట్టణంలోని ఆటోనగర్లో వెలసిన శ్రీ మాత నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో ఈ నెల 14న ప్రత్యేక పూజలు, బండ్ల ఊరేగింపు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు ఎల్. లింగారెడ్డి, ఎల్.మల్లారెడ్డి, ఎల్. రాంరెడ్డి శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆదివారం ఉదయం వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి పంచామృతాభి షేకం, ప్రత్యేక అలంకరణ, విశేష పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొ న్నారు. అనంతరం ఓడి బియ్యం సమర్పణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. సాయంత్రం 6 గంటలకు బండ్ల ఊరేగింపు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మెదక్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# మీ పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది.. ఫ్రీ ప్రైమరీ స్కూల్‌లోనే పిల్లలని చేర్పించండి..



- ప్రైవేట్ పాఠశాలల ఫీజుల భారం నుంచి తల్లిదండ్రులు బయటపడాలి
- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,ఉచిత సౌకర్యాలు అందుబాటులో..
- గాధిర్యాల్ ఫ్రీ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు మౌనిక పిలుపు






**మహమ్మదాబాద్, జూన్13 (జనంసాక్షి) :** గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫ్రీ ప్రైమరీ స్కూళ్లను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని గాధిర్యాల్ ఫ్రీ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు మౌనిక పిలుపునిచ్చారు. ఈసందర్భంగా, ఆమె మీడియాతో మాట్లాడుతూ..గ్రామంలోని ప్రతి కుటుంబం తమ 3,4,5 సంవత్సరాల వయస్సు గల పిల్లలను ఫ్రీ ప్రైమరీ స్కూల్‌లో చేర్పించి.వారిభవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని కోరారు.

(నేటి పరిస్థితుల్లో ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్ ఫీజులు,ట్యూషన్ ఫీజులు, యూనిఫాంలు,పుస్తకాలు,రవాణా తదితర ఖర్చులతో సాధారణ కుటుంబాలు తీవ్ర ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్నాయని ఆమె పేర్కొన్నారు). పిల్లలకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో అనేక కుటుంబాలు అప్పులు చేసి ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్నా, అదేస్థాయి విద్యను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందిస్తోందని వివరించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఫ్రీ ప్రైమరీ స్కూళ్లలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, అవసరమైన విద్యా సామగ్రి, పోషకాహారంతో కూడిన రెండు పూటల భోజనం, పరిశుభ్రమైన వాతావరణం, శిక్షణ పొందిన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన బోధన అందిస్తున్నట్లు తెలిపారు. చిన్నారుల మానసిక, శారీరక వికాసాన్ని దృష్టిలో ఉంచుకుని ఆటల ద్వారా బోధన, సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పిల్లల విద్యకోసం వేలాది రూపాయలు. ఖర్చు చేయాల్సిన అవసరం లేద అని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.గ్రామంలోనే అందుబాటులోఉన్న ఫ్రీ ప్రైమరీ స్కూల్‌లో పిల్లలను చేర్పించడం ద్వారా వారి భవిష్యత్తును సురక్షితం చేయడంతో పాటు కుటుంబ ఆర్థిక పరిస్థితిని కూడా మెరుగుపరచుకోవచ్చని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో అవగాహన పెరుగుతోందని,ఇటీవల కాలంలో అనేక మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేర్పించేందుకు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు.గ్రామంలోని ప్రతి చిన్నారి విద్యకు దూరం కాకుండా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా, గ్రామ ప్రజలు,తల్లిదండ్రులు తమపిల్లల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలని, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములు కావాలని మౌనిక విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాలు, నాణ్యమైన విద్యను ప్రత్యక్షంగా పరిశీలించి పిల్లలను వెంటనే ఫ్రీ ప్రైమరీ స్కూల్‌లో చేర్పించాలని, ఆమె కోరారు.

## ప్రమాదకర స్థితిలో విద్యుత్ తీగలు

- విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోని వైనం



**కొల్చారం, జూన్ 13,(జనంసాక్షి):** కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామం పరిధిలో మంగళ్లో పోలీస్ వారి బావి కాడి ట్రాన్సారం ఏరియాలో బాంచె శంకరయ్య పొలము వద్ద ప్రమాదకర స్థితిలో విద్యుత్ తీగలు ఉన్నాయి. విద్యుత్ స్తంభాలు అడుగుభాగం పూర్తిగా తుప్పు పట్టి శిథిలావస్థకు చేరడంతో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్తంభం కింది భాగంలో పెద్ద రంధ్రం ఏర్పడడం వల్ల అది ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. వర్షాలు, గాలులు ఎక్కువగా వీచే సమయంలో స్థంభం కూలిపోతే ప్రాణం సంభవించే అవకాశం ఉందని రైతులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రమాదము జరగకముందే స్తంభాలను మార్చి ప్రజల భద్రతను కాపాడాలని రైతులు కోరుతున్నారు. ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## విద్యుత్ షాక్‌తో అసిస్టెంట్ లైన్‌మెన్ మృతి



**సంగారెడ్డి టౌన్, జూన్ 13 (జనంసాక్షి):** సంగారెడ్డి మండలం ఇరిగిపల్లి గ్రామానికి చెందిన తలారి రంజిత్ కుమార్ (34), అసిస్టెంట్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం ఉదయం సుమారు 09:20గంటల సమయంలో గ్రామానికి చెందిన గౌండ్ల భర్తయ్య పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ పోయిందని సమాచారం అందడంతో దానిని అమర్చేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో ఫ్యూజ్ ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి 11 కేవీ విద్యుత్ లైన్‌కు కుడి చేయి తగలడంతో తీవ్ర విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. వెంటనే సహచరులు, స్థానికులు అతడిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

విధి నిర్వహణలో ఉండగానే జరిగిన ఈ విషాద ఘటనతో కుటుంబ సభ్యులు, సహోద్యోగులు, గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఘటనపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం.

## గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాల ఆహ్వానం

**సంగారెడ్డి, జూన్ 13 (జనంసాక్షి):** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (బాయ్స్), పెద్దకంజర్లలో 2026 -27 విద్యా సంవత్సరానికి వివిధ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సుక్క సునీలా ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని ఆధునిక వసతులు ఉచితంగా అందిస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు.

**కళాశాలలోని ఉన్న కోర్సులు .........**

బి.ఎస్‌సి : గణితం, భౌతిక శాస్త్రం, కంప్యూటర్ సైన్స్
బి జెడ్ సి : బోటనీ, జువాలజీ రసాయన శాస్త్రం
ఎంఎస్‌డిఎస్ : గణితం, గణాంక శాస్త్రం, డేటా సైన్స్
ఎం ఎస్ సి : గణితం, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్
బి.కాం.కంప్యూటర్ అప్లికేషన్స్, బి.కాం (ఆనర్స్) బి.ఏ (హెచ్ ఈ పి)

**కళాశాల ప్రత్యేకతలు....**

అనుభవజ్ఞులైన అధ్యాపకులచే ఉచిత నాణ్యమైన బోధన, డిజిటల్ క్లాస్‌రూమ్స్, అత్యాధునిక ప్రయోగశాలల సౌకర్యం, ఉచిత వసతి, భోజనం, 24 గంటల భద్రతతో కూడిన నివాస ప్రాంగణం,క్రీడలు, జిమ్ సౌకర్యాలు. పీజీ, క్యాట్, మ్యాట్, జామ్ తదితర ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ,కెరీర్ గైడెన్స్ మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు 24 గంటలపాటు అందుబాటులో వైద్య అధికారి సేవలు ఉంటాయని తెలిపారు.

2025 లేదా 2026 సంవత్సరాల్లో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రవేశాలకు అర్హులు. సీట్లు పరిమితంగా ఉన్నందున ఆసక్తి గల విద్యార్థులు వీలైనంత త్వరగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. మరిన్ని వివరాలకు 9912834414. 9440887833, 8008070959, ప్రిన్సిపాల్ సెల్ నంబర్ : 7702790377 సంప్రదించవచ్చని సూచించారు

## ప్రభుత్వ పాఠశాలల పరిశుభ్రతకు బిజెపి నాయకులు శ్రమదానం

- స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం విజయవంతం



**బెజ్జంకి, జూన్13, (జనంసాక్షి):** మండలంలోని పలు గ్రామాలలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు,ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కొలిపాక రాజు ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ బెజ్జంకి మండల నాయకులు, కార్యకర్తలు పాఠశాల ఆవరణలు, తరగతి గదులు, పరిసర ప్రాంతాలను శ్రమదానంతో శుభ్రపరిచారు. విద్యార్థులకు పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కొలిపాక రాజు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ - స్వస్థ భారత్ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం తీసుకొచ్చాయి అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొంటూ, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు బుర్ర మల్లేశం గౌడ్, బోయినిపల్లి అనిల్ రావు,బండిపెల్లి సునీత, సంఘ రవి, గైని రాజు, ఒగ్గు కనకయ్య, కందిరాజు, నూనె అంజయ్య, బామర్ల జ్యోతి, లెంకల కిషన్ రెడ్డి,గుగ్గిల సర్పంచ్ గుగ్గిల మల్లయ్యతో పాటు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, యువకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోతంశెట్టిపల్లి చౌరస్తాలోని హెచ్‌పి పెట్రోల్ పంపు కొలతల్లో మోసం

**- నామమాత్రపు తనిఖీలతో అధికారులు చేతులు దులుపుకుంటున్నారు...**
**- మోసపోతున్న వాహనదారులు....**




**కొల్చారం, జూన్ 13, (జనంసాక్షి):** కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి చౌరస్తాలోని హెచ్ పి పెట్రోల్ పంప్ ప్రజల నెత్తిన శఠగోపం పెడుతుంది. కొలతలలో మోసం కల్తీ పెట్రోల్ డీజిల్ అమ్మకాలతో జనాలు బెంబేలెత్తిపోతున్నారు. తనిఖీ చేయవలసిన అధికారులు లంచాలు తీసుకొని నామమాత్రపు తనిఖీలతో బంకు యజమానుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. శనివారం ఓ రైతు 1200 రూపాయల డీజిల్ కొనుగోలు చేయగా తక్కువ రావడంతో ఈ విషయము వెలుగులోనికి వచ్చింది. దీంతో బంకు సిబ్బంది కలుగచేసుకుని తక్కువ వచ్చిన విషయమై మాట్లాడి వచ్చిన విషయాన్ని గొడవ సద్దుమణిగించారు. ఇది ఇలా ఉండగా ఎంతోమంది ఆదరాబాదరగా తమ వాహనాలలో పెట్రోల్ గాని డీజిల్ గాని పోసుకొని వెళుతుంటారు. దీంతో వాహనదారులు మోసపోతుంటారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి కొలతల్లో పొరపాటు లేకుండా నాణ్యతలో పొరపాటు రాకుండా చూడవలసిన అవసరం ఉందని వినియోగదారులు కోరుతున్నారు.

## కాళ్లకాల్‌లో ఘనంగా మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మనోహరాబాద్, జూన్14, (జనంసాక్షి) :** బిఆర్ఎస్ గజ్వేల్ ఇన్చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు మనోహరాబాద్ మండలం కాళ్లకల్ బంగారమ్మ ఆలయం వద్ద ఘనంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఇమాంపురం శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను పొందారు, గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. తనకొరకు ఏర్పాటు చేసిన బర్త్ డే కేక్ కట్ చేసుకొని నోరు తీపిచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి,పట్లొల్ల వెంకటేష్ యాదవ్,పంజా భిక్షపతి, పర్కిబండ సర్పంచ్ లక్ష్మణ్ సింగ్, పోతారం మాజీ సర్పంచ్ మాధవరెడ్డి, యండిఅజామ్,తుమ్మల వేంకటేశ్వర రావ్, పెద్దింటి చిన్న యాదగిరి,బాలేష్ యాదవ్,మండలంలోని వివిద గ్రామాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తుల పూజలు



**మల్దకల్ జూన్ 13(జనంసాక్షి):** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు సమర్పించుకున్నారు. శ్రీ తిమ్మప్ప స్వామి గోవింద రాజస్వామి లక్ష్మీదేవి ఈశ్వర ఆలయాలలో విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన సత్రంలో నాగర్ దొడ్డి గ్రామానికి చెందిన పరుశురాముడు శారదమ్మ, సవరన్న రాజేశ్వరి దంపతులు అన్నదానం ఏర్పాటుచేయగ ఆలయ చైర్మన్ శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన దాతలకు స్వామివారి శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు,రవి,చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ భర్త గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న న్యాయమూర్తి



**మల్దకల్, జూన్13, (జనంసాక్షి):** ఆదిశిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం గద్వాల అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వెంకటేష్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు అర్చకులు మధుసూదనా చారి,రవిచారి,ధీరేంద్ర దాస్, శశాంక, పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రం చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు, చంద్రశేఖర్ రెడ్డి, సవారన్న, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల ఎల్‌ఓసి అందజేత

**- ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి**



**తెలకపల్లి, జూన్ 13,(జనంసాక్షి):** మండల పరిధిలోని బొపెల్లి గ్రామ నివాసి జాలం పెద్ద లింగం కుమారుడు మల్లేష్ కు మెరుగైన చికిత్స నిమిత్తం నిమ్స్ హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ కొరకై ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి చేతుల మీదుగా శనివారం (rs2,00,000/-)రెండు లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును సీఎం సహాయ నిధి నుంచి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నిరుపేదల ఆరోగ్య నిమిత్తం ప్రజలు సభ్యులు చేసుకోవాలని తెలిపారు. ఈ సహాయాన్ని అందించిన ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డికి, ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డికి మాజీ ఎంపీటీసీ నిరంజన్, బాల గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు.

## బాల్య మిత్రుడిని పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**చిట్యాల, జూన్13, (జనంసాక్షి):** తన బాల్యమిత్రుడు, క్లాస్‌మేట్ అయిన మాజీ జెడ్పీ కోఆప్షన్ మెంబర్, సీనియర్ జర్నలిస్టు మహ్మద్ మునీరొద్దీన్‌ను, మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శనివారం చిట్యాల డబుల్ బెడ్ రూముల కాలనీలో పరామర్శించారు. ఇటీవల మోకాలి చిప్ప మార్పిడి చేయించుకొని 2బీహెచ్‌కే 19వ బ్లాకులోని తన కూతురు నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న మునీరొద్దీన్ ను నిరంజన్ రెడ్డి పరామర్శించి, ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు సూచించిన విధంగా మందులు వాడి త్వరగా కోలుకోవాలని అన్నారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వెంట మాజీ మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, బీఆర్ఎస్ జిల్లా మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, పాన్‌గల్ మండల బీఆర్ఎస్ అద్యక్షుడు వీర సాగర్, మాజీ కౌన్సిలర్ నాగన్న యాదవ్, మాజీ మున్సిపల్ కోఆప్టెడ్ మెంబర్ ఇమ్రాన్, నాయకులు సయ్యద్ జలీల్, సూర్యవంశం ముని, ముదస్సర్, అలీమ్, వెంకట్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం



**తెలకపల్లి, జూన్ 13,(జనంసాక్షి):** మండల పరిధిలోని 33 కె.వి లైన్ల కింద ఉన్నటువంటి చెట్లును తొలగించడం కోసం ఆదివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల మధ్యలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ శాంతన్ తేజ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలోని పెద్దూరు, గోలగుండం చిన్నముద్దునూర్, తాళ్ళపల్లి మరియు పుల్జల సబ్‌స్టేషన్ పరిధిలో గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు మరియు రైతులు ఈ విషయం గమనించి సహకరించాలని తెలిపారు.

## నేడే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ప్రారంభోత్సవానికి తరలిరండి

**- అంబేద్కర్ యువజన సంఘం పిలుపు**



**కోహీర్, జూన్ 13 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం బిలాల్ పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన "డా॥ బి.ఆర్. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్" ప్రారంభోత్సవ కార్యక్రమానికి అంబేద్కర్ సంఘాలు, దళిత బహుజన మేధావులు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం మరియు జై భీమ్ ఎడ్యుకేషనల్ సొసైటీ (జెఈఎస్) ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ విజ్ఞాన కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమం 2026, జూన్ 14 ఆదివారం బిలాల్‌పూర్ గ్రామంలో వైభవంగా నిర్వహించనున్నారు.

సమాజంలోని విద్యారంగ మరియు సామాజికంగా వెనుకబడిన ప్రజల అభ్యున్నతి కోసం, ఉద్యోగులు మరియు కమ్యూనిటీ వాసులు కలిసి తమ సొంత నిధులతో ఈ కేంద్రాన్ని నిర్మించారు.

**ముఖ్య అతిథులుగా బౌద్ధ భిక్షువులు, ప్రముఖులు...**

ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూజ్య భంతే వెం.అనాలయో (మైత్రేయ బుద్ధ విహార్, రాజమండ్రి) విచ్చేయనున్నారు.
విశిష్ట అతిథులుగా భంతే రేవంత్ (అనాథ పిండక బుద్ధ విహార్), భిక్షు సంఘ రక్షిత (మహా బుద్ధ విహార, బీదర్) పాల్గొంటారు. అలాగే ఇతర అతిథులుగా ప్రముఖ బుద్ధిస్ట్ & అంబేద్కరిస్ట్ కె.కె. రాజా, శ్రీ పి.ఎస్.ఎన్. మూర్తి,ఐడిఏ ఎస్ ( విఆర్) అంతర్జాతీయ ఫోర్డ్ ఫెలో డా॥ ఎన్. సిద్దోజీ రావు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శ్యామ్,ప్రఖ్యాత జానపద గాయకుడు రెంజర్ల రాజేష్, అంబేద్కరిస్ట్ పూలమాల ప్రవీణ్ తదితరులు హాజరై ప్రసంగించనున్నారు.

**పుస్తకాల పఠనం - అధ్యయనాన్ని ప్రోత్సహించడం**

విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం అందించడం, సామాజిక అవగాహన కార్యక్రమాలు చేపట్టడం. తథాగత గౌతమ బుద్ధుడు, జ్యోతిరావ్ పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహానీయుల ఆలోచనలను ప్రచారం చేయడం. యువతలో వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం. జ్ఞానమే విముక్తికి మార్గమని విశ్వసించిన మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు, ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, యువత, విద్యార్థులు, మహిళలు, మేధావులు మరియు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని జై భీమ్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు టి. గోపాల్, ప్రధాన కార్యదర్శి బి. కిషన్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గుడుపల్లి నర్సిములు, కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో కోరారు.

## ఎస్పీని కలిసిన బుద్ధుల



**శివ్వంపేట, జూన్ 13 (జనంసాక్షి):** శివ్వంపేట మండల బిఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి, సీనియర్ నాయకులు బుద్ధుల బిక్షపతి జిల్లా ఎస్పీ డి,వి, శ్రీనివాస రావును మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా భిక్షపతి ఎస్పీనీ శాలువాతో ఘనంగా సన్మానించి శుభా కాంక్షలు తెలియజేశారు. ఇద్దరూ కలిసి కొద్దిసేపు మాటమంతి కలిపారు. శివ్వంపేట మండలంలో శాంతిభద్రతలు కాపాడాలని బుద్ధుల బిక్షపతి విజ్ఞప్తి చేయాగా అందుకు ఎస్పీ శ్రీనివాసరావు బదులిస్తూ, మండలానికి పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**శ్రీరంగాపూర్, జూన్ 13 (జనంసాక్షి):** వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి గారి ఆదేశాల మేరకు శ్రీరంగాపూర్ మండలంలో బారు రంగన్నకు 48.000 రూపాయల సీఎం ఆర్ఎఫ్ చెక్కను అందజేసిన శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఇట్టి కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ శ్రీ హరి రాజు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విష్ణు ముదిరాజ్ టౌన్ అధ్యక్షుడు కుమ్మరి గోవిందు వార్డు మెంబర్ ల్యాబ్ సురేష్ మరియు కుర్మయ్య శ్రీరంగాపూర్ మాజీ వార్డ్ మెంబర్ బి.ఆంజనేయులు బొలెమోని ఆంజనేయులు సోప్పరి రమేష్ రామరాజు బహుజన రమేష్ పసుల రాజవర్ధన్ టైలర్అంజి అబ్దుల్ సమీర్ యాదగిరి బాబు సంపత్ బాలరాజు కర్రి వెంకటయ్య బారు నారాయణ బెక్కరి బీసన్న కాంగ్రెస్ కార్యకర్తలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యక్షుడిగా శ్రీధర్ నియామకం



**పాపన్నపేట, జూన్ 13 (జనంసాక్షి):** మెదక్ జిల్లా సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షుడిగా కుర్తివాడ గ్రామ సర్పంచ్ చెట్టుకింది శ్రీధర్ నియమితులయ్యారు. శనివారం కుర్తివాడలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు,మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు,పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ చేతుల మీదుగా శ్రీధర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. సర్పంచుల సమస్యల పరిష్కారానికి,సమన్వయంతో ముందుకు వెళ్లాలని వారు సూచించారు. జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే దయాకర్ రెడ్డి మూడవ వర్ధంతి



**మక్తల్, జూన్ 13 (జనంసాక్షి) :** మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కొత్తకోట దయాకర్ రెడ్డి మూడవ వర్ధంతి సందర్భంగా మక్తల్‌లోని నారాయణపేట చౌరస్తాలో గల ఆయన నివాసంలో అభిమానులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, నాయకులు విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం అక్కడ నుండి ర్యాలీగా బయలుదేరి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మధుసూదన్ రెడ్డి, మంతన్ గౌడ్ నరేందర్ గౌడ్, మోహన్ గౌడ్, మల్లేష్, జక్లేర్ బాల్ రెడ్డి, రాజు, రఘువీర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## సామజిక న్యాయం రాజ్యాధికారంకై... ఛలో మహబూబ్‌నగర్

**- ఈ నెల 14న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బహిరంగ సభ**
**- బీసీ ఎస్సి, ఎస్‌టి ప్రజలు అధిక సంఖ్యలో తరలిరండి**
**- హాజరవ్వనున్న విశారదన్ మహారాజ్**
**- బీసీ, ఎస్సి, ఎస్‌టి, రాష్ట్ర అధ్యక్షులు తోట్ల రాఘవేంద్ర ముదిరాజ్,**
**- రాష్ట్ర కార్యదర్శి గుడిసె బాలయ్య ముదిరాజ్, సారంగి లక్ష్మి కాంత్ పిలుపు**




**మహబూబ్ నగర్ ప్రతినిధి జూన్ 13(జనంసాక్షి) :** రాజ్యాధికారం సాధనే ధ్యేయంగా ఈ నెల 14న పాలమూరు జిల్లాకేంద్రంలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని బీసీ ఎస్సీ, ఎస్టీ జేఏసి నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లాకేంద్రం లోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎవరి కులం ఎంతో వారికీ అంత వాటా రావాలని ఈనెల 14న ఆదివారం సాయంత్రం 04:00 గంటలకు భాయ్స్ కాలేజ్ గ్రౌండ్‌లో బహిరంగ (సభ) జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శి తోట్ల రాఘవేంద్ర ముదిరాజ్, గుడిసె బాలయ్య ముదిరాజ్ , రాష్ట్ర నాయకులు సారంగి లక్ష్మికాంత్‌లు పిలుపునిచ్చారు. తోట్ల రాఘవేంద్ర ముదిరాజ్ మాట్లాడుతూ రాష్టంలో బిసి, ఎస్సి, ఎస్టీలు ఐక్యత కావాలన్నారు. కావున జిల్లాలోని భారీగా బీసీ ఎస్సి, ఎస్‌టిల ప్రజలు తరాలని రావాలని నాయకులు కోరారు. విశారాధన్ రాష్ట్రములో బీసీ ఎస్సి ఎస్టీ ప్రజలను చైతన్య పరుస్తూ రాష్ట్రములో ప్రతిపక్షంగా నిలిచారని కోరారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల భూములు లాక్కొని ఇబ్బంది పెడుతున్నారు అని అన్నారు. రాష్ట్రములో బిసిలకు 42% రిజర్వేషన్‌లు అమలు చెయ్యకుండా దోబూచులాడుతుందని అన్నారు. అలాగే 42% రిజర్వేషన్ అమలు కోసం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ దగ్గర దర్న నిరసన కార్యక్రమం చేశామని ఈ సందర్బంగా బీసీ ఎస్సి, ఎస్టీలను ఐక్యం చేశామని వారు తెలిపారు. రాబోయే కాలంలో తెలంగాణ గడ్డపైన బీసీ ఎస్సి, ఎస్టీల రాజ్యం రావాలని వారు పిలుపునిచ్చారు. అలాగే ప్రతిపక్షం లేని రాష్టంగా నెలకొన్నదని ప్రతిపక్ష పాత్ర, బీసీ ఎస్సి, ఎస్టీల (జెఏసి) పనిచేస్తుందని వారు వివరించారు. ఏ కార్యక్రమంలో బీసీ ఎస్సి ఎస్టీ రాష్ట్ర నాయకులు, సారంగి లక్షికాంత్, జాంగ్రా సంఘం బాలరాజ్,పాలమూరు యూనివర్సిటీ తయాప్ప, తదితరులు పాల్గొన్నారు.

## దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు**



**మక్తల్, జూన్ 13 (జనంసాక్షి) :** స్థానిక నారాయణపేట చౌరస్తాలో నిర్మించబడినటువంటి బిఆర్ఎస్ పార్టీ జెండా కట్టపై చెప్పు గుర్తు దిచ్చిన దుండగులను వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక పోలీస్ ఇన్స్పెక్టర్ రాజుకు ఫిర్యాదు చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య ములో ఇది మంచి పద్ధతి కాదని ఇలాంటి చర్యలకు ఎవరు పాడిన వాళ్ళని ఉపేక్షించ అవసరం లేదని వారిపైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధికారం ఉన్నప్పుడు ఈ నియోజకవర్గ అభివృద్ధికి స్థానిక మాజీ శాసనసభలు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేసిన విషయాన్ని ఆ దుండగులు గుర్తించుకోవాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. దమ్ము ధైర్యం ఉంటే ముందు వచ్చి కొట్లాడాలి తప్ప చేతగాని దద్దమ్మలు ఇలాంటి చర్యలకు పాలు పడితే ప్రజలే వారికి తగిన సమయంలో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని వారు తెలిపారు. మక్తల్ లో ఇలాంటి సాంప్రదాయము గతము లేదని కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఇది ప్రారంభమైందని ఇలాంటి చర్యలకు పాలు పడితే బిఆర్ఎస్ పార్టీ ప్రతి చర్యలకు సిద్ధమవుతుందని దీనిని గుర్తించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎవరో గుర్తుతెలియని దుండగులు గుర్తించుకోవాల్సిన అవసరం ఉందని వారు హెచ్చరించారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆధారనను చూసి ఓర్వలేకనే దుండగులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు. పోలీసులు వెంటనే ఆ దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని వారు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ మాజీ మండల అధ్యక్షుడు ఏ మహిపాల్ రెడ్డిపట్టణ పార్టీ మాజీ అధ్యక్షుడు చిన్న హనుమంతు మాజీ కౌన్సిలర్ అన్వర్ హుస్సేన్, సీనియర్ నాయకులు జట్ల శంకర్, కొత్త గర్లపల్లి నరసింహారెడ్డి, ఉప్పరి రఘు, రామలింగం, కృష్ణ యాదవ్, జుట్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బుధేర మహిళా డిగ్రీ కళాశాలలో టెండర్ల ఆహ్వానం

**- కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పుణ్య శైలజ**

**మునిపల్లి, జూన్ 13(జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని బుదేరా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2026 - 27 విద్యా సంవత్సరానికి దిగువ తెలిపిన వాటికి టెండర్ల కు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఉన్న శైలజ తెలిపారు. కూర గాయలు, పండ్లు, చికెన్ , మటన్, క్యాటరింగ్ కాంట్రాక్టు, స్వీపింగ్ అలాగే శానిటేషన్ ఒక టెండరు. అలాగే ల్యాబ్ కన్స్యూమర్స్, స్టేషనరీ కళాశాలకు టెండర్లు వేరువేరుగా వేయాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ పేరున రూ.1000/బి రూపాయల ఎస్బిఐ బ్యాంకు డి.డి. ద్వారా మాత్రమే చెల్లించి 15-6-2026 నుండి 22-6-2026 వరకు కళాశాల పనివేళలో ఉదయం 10:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు దరఖాస్తు ఫారం పొందగలన్నారు. దరఖాస్తుకు చివరి రోజు 22- 6- 2026 రోజున సాయంత్రం 5:00 గంటల వరకు దరఖాస్తు సమర్పించగలని సూచించారు. క్రమ సంఖ్య 6 నుండి 7 అంశాలు అనగా ల్యాబ్ కన్స్యూమర్స్ మరియు స్టేషనరీ అంశాలకు మాత్రం ప్రిన్సిపాల్ TSWRSJC, (G), Chitkul గారి పేరిట రూ.1000/బిఎస్బిఐ బ్యాంకులో తీసిన డి.డి.ని మాత్రమే చెల్లించి 15-6- 2026 నుండి 22-6- 2026 వరకు కార్యాలయము పని వేళల్లో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు దరఖాస్తు పొందలన్నారు. అదనపు కలెక్టర్ సంగారెడ్డి కార్యాలయంలో క్రమ సంఖ్య 1 నుండి 7 అంశములకు తేదీ 23-6-2026 నాడు ఉదయం 11 గంటలకు టెండర్ దారులు మరియు డిపిసి సమక్షంలో



తెరవబడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.శైలజ పేర్కొన్నారు. పైన పేర్కొన్న విధి విధానాలను రద్దుచేయు అధికారం అడిషనల్ కలెక్టర్/ డిపిసి చైర్మన్ కు మాత్రమే పూర్తి అధికారం ఉందని తెలిపారు. వివరాల కోసం కళాశాల ప్రిన్సిపల్ 9121004525 సంప్రదించాలని కోరారు.

# విశ్వాసం...అభివృద్ధి...సంక్షేమంతో ప్రపంచ నేతగా ఎదిగిన ప్రధాని మోడీ

**- ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి**

**నారాయణపేట జిల్లా బ్యూరో, జూన్ 13 (జనంసాక్షి):** ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల విశ్వాసం,అభివృద్ధి,సంక్షేమం అనే సూత్రంతో పని చేసి నేడు ప్రపంచ నేతగా ఎదిగా రని బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎ వి ఎన్ రెడ్డి అన్నారు.శనివారం ఆయన నారాయణపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, కే.రతంగ్ పాండురెడ్డి, బి.కొండయ్య, పగుడా కుల శ్రీనివాసులు, జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్‌లతో కలిసి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ ముందు దేశం తరు వాత అభివృద్ధి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అలుపెరగక పని చేస్తూ 12 ఏళ్లుగా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అయిన భారత ప్రధానిగా రికార్డులు సృష్టిస్తూ కొనసాగుతున్నారని అన్నారు.గత ప్రభుత్వాల్లో అనేక స్కాములు జరిగాయని కేంద్రమంత్రులు,ఎమ్మెల్యేలు జైలు జీవితం గడిపారని అన్నారు. కానీ ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో నేడు ప్రతి పక్షాలతో సహా మీడియా కూడా తప్పు పట్టని స్వచ్ఛ మైన పాలన అందిస్తున్నారని అన్నారు.దేశ రక్షణకు ప్రాధాన్యమిస్తూ స్వదేశీ పరిజ్ఞానంతో మిస్సైల్స్ వరకు ఉత్పత్తి చేసి సత్తా చేస్తారని తెలిపారు. అలాగే ప్రధానంగా రోడ్లు అభివృద్ధి చెందితే ప్రజలు అన్ని రకాలుగా బాగుంటారని మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి తీసుకు వచ్చిన సడక్ యోజన కార్యక్రమాన్ని ముందుకు నడిపిస్తూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆధ్వర్యంలో రోజుకు దేశ వ్యాపారంగా 35 కిలోమీటర్ల హైవే రోడ్లు పనులు సాగుతున్నాయని అన్నారు. అభివృద్ధి విషయానికి వస్తే స్వాతంత్రం వచ్చిన గత 70 ఏళ్లలో జరుగని అభివృద్ధి జరిగిందన్నారు. ప్రజల సంక్షేమం విషయంలో ఉచిత పథకాలు అమలు చేయకుండా సబ్సిడీలు ఇస్తూ ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుస్తున్నారని అన్నారు.కేవలం అధికారం కోసం ఉచిత హామీలు ఇస్తూ ఖజానా ఖాళీ చేశారని ఇండియా కూటమి పార్టీలను విమర్శించారు. ఏ పార్టీ మతరాజకీయాలతో మనుగడ సాధించలేవని అన్నారు. అదే సూత్రంతో ప్రధాని నరేంద్రమోడీ దేశం, అభివృద్ధి, సంక్షేమం స్ఫూర్తితో దేశాన్ని ముందుకు తీసుకొని పోతున్నారని అన్నారు.ప్రజలకు కావాల్సింది ఉచిత విద్య వైద్యం అన్నారు.వాటి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.కోవిడ్ సమయంలో అతి పెద్ద జనాభా ఉన్న భారత దేశంలో ప్రజలు కుప్పతెప్పలుగా చనిపోయారని వివిధ దేశాలు భావించాయని కానీ స్వదేశీ పరిజ్ఞానంతో కొవిడ్ వ్యాక్సిన్ తయారు చేసి దేశ ప్రజలను కాపాడుతూ ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్ పంపి ఆదుకున్నారని అన్నారు.చరిత్రను మరువద్దని మరిస్తే పతనం తప్పదని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా, పట్టణ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఈనెల 15న సాయి గార్డెన్‌లో దివ్యాంగుల జిల్లాస్థాయి ఆత్మీయ సమ్మేళన సభ

**- జిల్లాలోని దివ్యాంగులు హాజరు కావాలి**

**- దివ్యాంగుల సమితి జిల్లా అధ్యక్షులు ఎన్.శ్రీశైలం**





**నాగర్ కర్నూల్, జూన్ 13 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ పక్కన గల సాయి గార్డెన్‌లో ఈ నెల 15న సోమవారం నాడు ఉదయం 10 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లాస్థాయి దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూల్ దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు నరందాస్ శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి మొల్గర పరుశరాములు లు తెలిపారు. ఈ ఆత్మీయ దివ్యాంగుల సమ్మేళనానికి రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ముఖ్య అతిథులుగా హాజరై దివ్యాంగుల సమస్యలపై మాట్లాడనున్నారని వారు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని తాలూకా, మండల, గ్రామస్థాయిలోని ప్రతి దివ్యాంగుడు సభలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో దివ్యాంగుల సమస్యలపై మండలం వారీగా సమీక్ష నిర్వహించి దివ్యాంగులకు అవసరమైన అన్ని రకాల న్యాయమైన కోరికలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు వారి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూలు శాసనసభ్యులు కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. హాజరయ్యే దివ్యాంగులు మరిన్ని వివరాలకు అధ్యక్షులు సెల్ 9885829837, ప్రధాన కార్యదర్శి సెల్ 9010717322 లలో సంప్రదించాలని కోరారు.

# ప్రైవేటు పాఠశాలల్లో నిబంధనలకు పాతర

**- వ్యాపార కేంద్రాలుగా ప్రైవేటు పాఠశాలలు**
**- జడ్చర్లలో యథేచ్ఛగా పాఠ్యపుస్తకాలు విక్రయం**
**- మౌనంగా విద్యాశాఖ అధికారులు**
**- ఆందోళనలో తల్లిదండ్రులు**

**జడ్చర్ల, జూన్ 13 (జనంసాక్షి):** చదువుల అభయహస్తం అందించాల్సిన ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యాపార కేంద్రాలుగా మారుతున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభానికి సమయం దగ్గర పడడంతో నిబంధనలను తుంగలో తొక్కి ప్రైవేటు పాఠశాలలు పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు విక్రయిస్తూ పాఠశాల యాజమాన్యాలు నిలువు దోపిడీకి పాల్పడుతున్నాయి.

**అడ్డగోలుగా దోపిడీ...**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలలు కేవలం విద్యా బోధనకు మాత్రమే పరిమితం కావాలి. కానీ, జడ్చర్ల పట్టణం మరియు మండలంలోని సుమారు 100కు పైగా పాఠశాలలు ఈ నిబంధనలను కనీసం పట్టించుకోవడం లేదు. నర్సరీ నుంచి 10వ తరగతి వరకు అవసరమైన స్టడీ మెటీరియల్ కోసం ఒక్కో విద్యార్థిపై రూ. 3,000 నుంచి రూ. 10,000 వరకు భారం వేస్తూ యాజమాన్యాలు లక్షలాది రూపాయల లాభాలను ఆర్జిస్తున్నాయి. బయట మార్కెట్‌లో తక్కువ ధరకు దొరికే వస్తువులను కూడా, పాఠశాలల్లోనే కొనుగోలు చేయాలని యాజమాన్యాలు ఒత్తిడి చేస్తుండటంతో తల్లిదండ్రులు సతమతమవుతున్నారు.




**కన్నెత్తిచూడని అధికారులు...**

జడ్చర్ల పరిధిలో సుమారు వేలమంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అడ్డగోలుగా ఫీజులు, పుస్తకాల ధరలతో సామాన్య తల్లిదండ్రుల నడ్డి విరుగుతుంటే, అడ్డుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు మాత్రం మొద్దు నిద్ర వీడటం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కనీసం తనిఖీలు నిర్వహించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కఠిన చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రుల డిమాండ్...**

ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ పాఠశాలల్లో విక్రయాలు సాగిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కేసులు నమోదుచేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి, పాఠశాలల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని వారు కోరుతున్నారు.

# రాజీవ్ గాంధీ హెల్త్ యూనివర్సిటీ కౌన్సిల్ సభ్యునిగా డాక్టర్ సూర్యకాంత్

**కంగ్టి, జూన్ 13 (జనంసాక్షి) :** కర్ణాటక బెంగూరులోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్ కు అకాడమిక్ కౌన్సిల్ సభ్యునిగా సంగారెడ్డి జిల్లా కంగ్టి గ్రామానికి చెందిన డాక్టర్ గూళె. సూర్యకాంత్ నియామకమ్యారు. 2026-2027 సంవత్సరానికి గాను అకాడమిక్ కౌన్సిల్ పునర్నిర్మాణంలో భాగంగా బెం గూళూరులోని రచ్న శరీర ప్రభుత్వ ఆయుర్వేద వైద్యకళాశాలలో ప్రొఫెసర్ గా పని చేస్తున్న కంగి గ్రామానికి చెందిన డాక్టర్ సూర్యకాంతన్ను కౌన్సిల్ సభ్యునిగా నియమిస్తూ యూనివర్సిటీ వైస్ చాన్సర్ ఉత్తర్వులు జారీ చేశారు. మారుమూల ప్రాంతంలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన సూర్యకాంత్ ప్రతిష్టాత్మకమైన ఆరీయుహెచ్‌ఎస్కు అకాడమిక్ కౌన్సిల్ సభ్యునిగా నియామకం కావడం పట్ల ప్రశంశలు వెల్లువెత్తుతున్నాయి.

# ప్రభుత్వ విద్య, వైద్యరంగాల పరిరక్షణకు ఉద్యమాలు

**- కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు**



**వీపనగండ్ల, జూన్ 13(జనంసాక్షి):** అట్టడుగు పేదలకు ప్రభుత్వ విద్య, వైద్య రంగాలు ప్రజల ప్రాథమిక హక్కులని, వాటి పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా దశలవారి పోరాటాలు నిర్వహించ నున్నట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు గంధం భగత్ అధ్యక్షతన నిర్వహించిన కేవిపిఎస్ జిల్లా సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన స్కైలాబ్ బాబు మాట్లాడుతూ విద్య అనేది సామాజిక అభివృద్ధికి మూలస్తంభమని, గ్రామీణ పేదలు, దళితులు, బడుగు బలహీన వర్గాల పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలే వారికి ఆశాకిరణాలని అన్నారు.రాష్ట్రంలో12వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి వాటి స్థానంలో పరిమిత సంఖ్యలో మండల కేంద్రాలలో 4000పాఠశాలలు నెలకొల్పాలని ప్రభుత్వం చేసే ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించడం ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.పల్లెల్లో విద్యా సదుపాయాలు తగ్గిపోతే విద్యార్థుల చదువుపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే పాఠశాలలు, ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమి వంటి సమస్యలు ఉన్నాయని, ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్న ఆచరణలో పేదలకు మెరుగైన వైద్యం అందటం లేదని విమర్శించారు. తదితర అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, మండలాల్లో విద్యా, వైద్య రంగాల పరిస్థితిపై సమగ్ర సర్వే నిర్వహించి ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ల నున్నట్లు తెలిపారు.జూన్ 15 నుండి పాఠశాలలు ప్రారంభం కానున్నాయని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు,అవసరమైన సౌకర్యాలు వెంటనే అందించాలని, ప్రతి పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, ఉపాధ్యాయుల నియామకం వంటి అంశాలను ప్రాధాన్యతగా పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులువెంకట్రాములు,జిల్లా సహాయ కార్యదర్శి మురళీ,గట్టయ్య పాల్గొన్నారు.

# అనిల్ రావీపూడికి స్వాగతం పలికిన అభిమానులు

**అయిజ, జూన్ 13 (జనంసాక్షి):** అయిజపట్టణంలో తమ్ముడు సినిమా డైరెక్టర్లు అరుణ్ ప్రసాద్, అనిల్ రావిపూడిలకు ఐజ పట్టణవాసులు ఘనంగా స్వాగతం పలికారు. శుక్రవారం హైదరాబాదు నుండి మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనానికి వెళుతుండగా ఐజ పట్టణానికి చెందిన కొంత మంది అభిమానులు ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ యజమాని రాఘవరెడ్డి మరియు అతని కుటుంబ సభ్యులు సినీ డైరెక్టర్ అరుణ్ ప్రసాద్‌కు ఘన స్వాగతం పలికి ఆయనను శాలువాతో సత్కరించారు. ప్రస్తుతం కొత్త మూవీకి హీరోలు వెంకటేష్ మరియు కళ్యాణ రాములతో, కలిసి చేస్తున్న సినిమా సక్సెస్ కావాలని మంత్రాలయంలోని రాఘవేంద్ర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించడానికి వెళ్తున్నామని డైరెక్టర్లు అరుణ్ ప్రసాద్, అనిల్ రావిపూడిలు తెలిపారు. ఐజ పట్టణానికి చెందిన కొంతమంది అభిమానులు ఇద్దరు డైరెక్టర్లకు సన్మానం చేశారు.అనంతరం కొత్త సినిమా విజయవంతం కావాలని వారిని అభినందించారు. అనంతరం అయిజ నుండి మంత్రాలయంలోని రాఘవేంద్ర స్వామి దేవాలయంకు బయలుదేరి వెళ్లారు. చాలా సందర్భాల్లో ఐదు పట్టడానికి దర్శకుడు అనిల్ రావిపూడి వచ్చి వెళుతుంటారు. ఈ కార్యక్రమంలో ఐజ పట్టణానికి చెందిన అభిమానులు తదితరులు ఉన్నారు.



## ప్రజాసేవలో ముందుంటాం..

**- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు హన్మంత రావు**



**పాపన్నపేట, జూన్ 13 (జనంసాక్షి) :** మైనంపల్లి సోషల్ సర్వీస్ ద్వారా పేద ప్రజలకు సేవా చేస్తున్నట్లు మెదక్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు పేర్కొన్నారు. గ్రామాల్లో నీటి సమస్యల పరిష్కారానికి వేలాది బోర్లు వేసినట్లు ఆయన గుర్తు చేశారు. ప్రజా సేవాలో ముందుంటామని స్పష్టం చేశారు. శనివారం మండలంలోని ఎల్లాపూర్, కుర్తివాడ పలు గ్రామాల్లో బోర్లకు మోటర్లు సామాగ్రి అందజేసి ఆయన ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అంజనేయులు గౌడ్, ఉపాధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్, కిసాన్ సెల్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షుడు శ్రీధర్, మండలాధ్యక్షుడు నీరుడి వెంకటేశం, జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్, సర్పంచులు..పుట్టిశేఖర్,అంజయ్య,విజయ దుర్గా నాని,నాయకులు కిష్టయ్య,గౌస్,ఖలీమ్,దోసని సంగమేశ్వర్,అనుదీప్,చోటు,వినేష్ గౌడ్,కుమ్మరి శంకరయ్య,ఏసు తదితరులు పాల్గొన్నారు.

## వీరన్నపేటలో ఉచిత ఆర్వో మంచినీటి ప్లాంట్ ప్రారంభం

**- గ్రామ ప్రజల ఆరోగ్యమే మొదటి ప్రాధాన్యత : సర్పంచ్ శైలజ శివశంకర్**



**చేర్యాల, జూన్ 13(జనంసాక్షి) :** గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, శుద్ధి చేసిన సురక్షితమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో వీరన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఆర్వో మంచినీటి ప్లాంట్‌ను శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా గ్రామ సర్పంచ్ శైలజ శివశంకర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ఆరోగ్యం తమకు అత్యంత ప్రాధాన్యమని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తామని అందులో భాగంగా సొంత వ్యయంతో సుమారు రూ.1.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ ఆర్వో ప్లాంట్ ద్వారా గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రానుంది. ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు, మండల నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే దయాకర్ రెడ్డికి ఘన నివాళి



**కృష్ణ, జూన్ 13 (జనంసాక్షి):** మాజీ శాసనసభ్యులు కొత్తకోట దయాకర్ రెడ్డి 3వ వర్ధంతి సందర్భంగా శనివారం కృష్ణ మండలం గుడేబల్లూర్ శివారులో టై రోడ్ వద్ద అభిమానులు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి, ఆ మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి తమ అభిమానాన్ని, గౌరవాన్ని చాటుకున్నారు. జోహార్లు పలుకుతూ దయాకర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం అని పేర్కొన్నారు.

## కోటకొండ రోడ్డు పూర్తి చేయకపోతే ఎమ్మెల్యే, కలెక్టర్ ఆఫీసులను ముట్టడిస్తాం

**- రోడ్డు కోసం బిజెపి, బిఆర్ఎస్ రాస్తారోకో**






**నారాయణపేట, జూన్ 13, (జనంసాక్షి):** నారాయణపేట మండలం కోటకొండ రోడ్డును వెంటనే పూర్తి చేయకపోతే ఎమ్మెల్యే,కలెక్టర్ ఆఫీసులను ముట్టడిస్తాం అని బిజెపి,బి ఆర్ ఎస్ నాయకులు హెచ్చరించారు. అప్పక్ పల్లి నుంచి కోటకొండ,కోయిల్ కొండ రోడ్డులో అమిరెడ్డి పల్లి, బొమ్మనుపాడ్ మధ్య 4 కిలోమీటర్ల రోడ్డును పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం బిజెపి, బిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో శనివారం కోటకొండ, అభంగపూర్, బందగొండ, తిరుమలాపూర్, ఉంటకుంట తాండా,బోమన్ పాడ్ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అప్పక్‌పల్లి వద్ద హైదరాబాద్ రోడ్డుపై భారీ రాస్తారోకో నిర్వహించారు. దాంతో వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు అవస్థలు పడ్డారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు పగుడాకుల శ్రీనివాసులు, జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు కంచె శ్రీనివాసులు, బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీ పీ అమ్మకోళ్ల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వేపూర్ రాములు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పక్ పల్లి నుంచి కోటకొండ మీదుగా కోయిల్ కొండ వరకు డబుల్ రోడ్డు మంజూరు అయి పనులు జరిగాయని అన్నారు. కానీ అమిరెడ్డి పల్లి నుంచి బొమ్మనుపాడు వరకు 4కిలోమీటర్ల రోడ్డును అసంపూర్తిగా ఉంచారన్నారు. దాంతో గత రెండు ఏళ్లుగా రోడ్డు పూర్తికాక ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా అవస్థలు పడుతున్నారన్నారు. వర్షాకాలంలో రొద్దు గుంతలమయం అయి అనేక ప్రమాదాలు జరుగుతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ అత్యవసర పరిస్థితి ఉన్న తొందరగా వెళ్లడానికి విలుకాక గర్భిణీలు, విద్యార్థులు అవస్థలు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 3 ఏళ్లు కావస్తున్న ఎమ్మెల్యేకు అధికారులకు ఏమాత్రం ఈ రోడ్డుపై పట్టింపు లేదన్నారు. పక్కనేసి ఎం నియోజకవర్గంలో గ్రామ గ్రామానికి డబుల్ రోడ్డు పూర్తి అవు తున్నా కేవలం 4కిలోమీటర్ల రోడ్డును ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని విమర్శించారు. వెంటనే రోడ్డును పూర్తి చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని ఎమ్మెల్యే, కలెక్టర్ ఆఫీసులను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, బిజెపి, బిఆర్ ఎస్ నాయకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం క్రొత్తగా ఇచ్చే పెన్షన్‌లలో బీడీ కార్మికులకు జీవన భృతి పెన్షన్ ఇవ్వాలి

**- టియుసిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరుణ్ కుమార్ డిమాండ్**



**అమరచింత, జూన్ 13 (జనంసాక్షి):** మండలంలోని మస్తీపూర్ గ్రామంలో బీడీ ఫ్యాక్టరీ దగ్గర బీడీ పనిపై ఆధారపడి జీవిస్తున్న బీడీ కార్మికులకు జీవన భృతి పెన్షన్ లు గత ప్రభుత్వం పూర్తిగా బీడీ చేసే వారందరికీ ఇవ్వకుండా కొంతమంది కి మాత్రమే ఇచ్చి మిగతా వారికీ ఇప్పుడు అప్పుడు అంటు బీడీ కార్మికుల పెన్షన్ లాగిన్ లాక్ చేసి కాలం గడిపారు. తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌లు పెంచుతామాని, కొత్త పెన్షన్ లు ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాల 6 నెలలు దాటింది ఇప్పుడు జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కొత్త పెన్షన్‌లు బీడీ కార్మికులకు, వికలాంగులకు,విడో, వృద్ధుల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోమని అధికారులు ప్రకటన చేశారు. కానీ 13 వ తేది వచ్చిన ఆన్లైన్ సైట్ ఓపెన్ చేయక పోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురివ్వుతున్నారు కనుక అమరచింత మండలం లోని ప్రధానంగా బీడీ కూలీపై ఆధారపడి జీవించే గ్రామాలలో ఉన్న బీడీ కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా బీడీ కార్మికులకు పెన్షన్‌లు ఇచ్చేటట్లుగా జిల్లా మరియు మండల అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. లేనిచో కార్మికులను, మిగతా వారిని అంతా ఏకం చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ టి.యు. సి.ఐ.జిల్లా కార్యదర్శి సి రాజు, కార్మికులు రత్నమ్మ, సి పద్మ, భాగ్యమ్మ, జయమ్మ, శైలజ, బుజ్జమ్మ, జనార్ధనమ్మ, చంద్రకళ, చిట్టెమ్మ, సునీత, ఎల్.పద్మ, సత్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ నేత ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు





**తూప్రాన్, జూన్ 13 (జనంసాక్షి):** బిఆర్ఎస్ గజ్వేల్ ఇన్చార్జి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు మనోహరాబాద్ మండలం కాళ్లకల్ బంగ రమ్మ దేవాలయం వద్ద ఘనంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు శేఖర్ గౌడ్ మండల నాయకులు పురం మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయనకు గజ మాలతో స్వాగతం పలికారు. బంగారమ్మా దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను పొందారు. అనంతరం బర్త్ డే కేక్ కట్ చేసుకొని నోరు తీపిచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్లోల్ల వెంకటేష్ యాదవ్, పంజా భిక్షపతి, పర్కిబండ సర్పంచ్ లక్ష్మణ్ సింగ్, పోతారం మాజీ సర్పంచ్ మాధవరెడ్డి, కల్లకల్ అజామ్, తుమ్మల వేంకటేశ్వర రావ్, వివిధ గ్రామాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే తూప్రాన్‌లో మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రతాప్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి సత్యనారాయణ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ సమతా కాశిరెడ్డి, రాథోడ్ జైపాల్, చెలిమెల రాములు, చెలిమెల ప్రియాంక రఘుపతి నాయకులు పాల్గొన్నారు.

# హరిహరాద్వైతం అయ్యప్పతత్వం

## నేటి నుంచి శ్రీ అయ్యప్ప దేవాలయ రజతోత్సవ వార్షికోత్సవం

### వారంరోజుల పాటు వేడుకలు

**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, జూన్ 13 (జనం సాక్షి):** భక్తుల కల్పతరువుగా... కోరిన కోర్కెలు తీర్చే దేవుడుగా... మెదక్ అయ్యప్ప స్వామి ఆలయం విరాజిల్లుతోంది. భక్తి శ్రద్ధలకు ప్రతి రూపకంగా ఉన్న ఆలయం రజతోత్సవ వేడుకలకు సిద్ధమైంది. స్థానిక బ్రాహ్మణ వీధిలో ఉన్న ఆలయం... 2001 మే 27న అనంతసాగర్ సరస్వతీ క్షేత్ర నిర్మాత, సరస్వతీ తత్వ ప్రచారాకులు ప్రత్యక్ష పర్యవేక్షణలో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన అత్యంత వైభవంగా జరిగింది. ఆలయం ఏర్పాటై 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ వార్షికోత్సవం, కుంభాబిషేకం నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 14 నుంచి 20 వరకు విశిష్ట కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సదానంద మఠాధిపతి బసవకళ్యాణ్, మదనానంద పీఠాధీశ్వరులు (రంగంపేట) శ్రీశ్రీశ్రీ మాధవా నంద సరస్వతీ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణ, అష్టకాల విద్యా మనోహర్ శర్మ నిర్వహణలో మహారుద్ర పారాయణం, యజుర్వేద పారాయణం, దేవతా కళ్యాణం, పుష్పార్చన, హవనం, మహా కుంభాభిషేకం, రథోత్సవం, మహాపడి పూజ, దీపోత్సవం కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

**ఆలయ ప్రత్యేకతలు**

మెదక్ అయ్యప్ప దేవాలయంలో పంచ లోహ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఏకశిలా పదునెట్టంబడి (18 మెట్లు) కలదు. జిల్లాలో ఎక్కడ లేని విధంగా గణపతి ఆలయంలో గణపతి పంచాయతనం (శివుడు,సూర్యుడు, అంబిక, విష్ణు) విగ్రహాలను ప్రతిష్ఠించారు.

కార్తీక మాసంలో అయ్యప్ప మాల ధరించే భక్తులు... ప్రమాణం చేసే మాల వేసుకోవాలి. మండలకాలం పాటు దీక్షను కొనసాగించాలి.

ఆలయం 12వ వార్షికోత్సవం సందర్భంగా మొదటి కుంభాభిషేకం, 18వ వార్షికోత్సవం పురస్కరించుకొని రెండవ కుంభాభిషేకం వైభవంగా జరిగింది. రజతోత్సవ వార్షికోత్సవం సందర్భంగా మూడవ సారి కుంభాభిషేకం నిర్వహించనున్నారు. మెదక్ పరిసర ప్రాంతాల్లో భక్తుల చేత కుంభాభిషేకం కేవలం మెదక్ అయ్యప్ప ఆలయంలో మాత్రమే నిర్వహిస్తున్నారు.





ఆలయంలో జరిగే నిత్యపూజలు..

ప్రతి నెల ఆలయంలో సుబ్రహ్మణ్య ఉత్సవ మూర్తికి అభిషేకం, ఉత్తరా నక్షత్రం రోజు అయ్యప్ప ఉత్సవ మూర్తికి అభిషేకం, మలయాళ పాల్గున మాసంలో స్వామివారి జన్మదినం, మలయాళ చైత్ర మాసంలో విషు పూజ నిర్వహిస్తున్నారు.

**14వ తేదీ నుంచి 20 వరకు కార్యక్రమాలు ఇలా...**

14-06-2026 ఆదివారం

ఉ:05:00 సుప్రభాతము, మహాభిషేకము, అలంకరణ

ఉ॥:07:00 కోటి రుద్ర పారాయణములో భాగముగా మహారుద్ర శ్రీసూక్త పారాయణములు,

లక్ష పుష్పార్చన శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి సదానంద మఠాధిపతి బసవకళ్యాణ్, మదనానంద పీఠాధీశ్వరులు రంగంపేట వారి అనుగ్రహభాషణము, భోజన ప్రసాదములు.

సా॥ 04:30 గణపతి స్తోత్రములు

మొదలగు స్తోత్ర పారాయణములు జరుగును.

రా॥ 07:30 చిన్నారులచే నృత్య ప్రదర్శన.

15-06-2026, సోమవారం

ఉ:05:00 సుప్రభాతము, నిత్య పూజాదికాలు, అలంకరణ, మంటపాసాదన

ఉ 9:35 శ్రీ మహాగణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనము, గురుపూజ, పంచగవ్య ప్రాశనము, అఖండ దీపస్థాపన, ఆచార్యాది ఋత్విగ్వరణము, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతో భద్ర మండల, ప్రధాన కలశ స్థాపన, అగ్నిప్రతిష్ఠ, ఔపాసనము, హవనము మరియు యజుర్వేద పారాయణము

సా. 04:30 ఆవాహిత దేవతా హవనములు. శివానందలహరి పారాయణము

సా.5:30 మహా లింగార్చన, ప్రదోషపూజ, అవధారయలు, తీర్థప్రసాద వినియోగము.

రా 7:30 శ్రీమతి కొరిదే హరిణ పవన్ గారిచే సీతారాముల కళ్యాణము (కథ)

16-06-2026, మంగళవారము

ఉ.5:00: సుప్రభాతము, అభిషేకము, అలంకారము, ఆవాహిత దేవతా పూజ

8:30 సహస్ర మోదక హవనము, యజుర్వేద పారాయణము

ఉ 11:30 శ్రీవల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణము

సా.04:30, రుద్ర హవనము, సౌందర్యలహరి పారాయణము

సాయంత్రం 05:30 ఆవాహిత దేవతా పూజ, అవధారయాలు, హారతి, తీర్థప్రసాద వినియోగము,



రాత్రి

శ్రీ నారసింహ గురుస్థానము భువనేశ్వరి చక్ర భజన, చుంచనకోట.

**17-06-2026, బుధవారము**

ఉ 5:00 సుప్రభాతము, అభిషేకము, అలంకారము, ఆవాహిత దేవతా పూజలు

ఉ.8:30 ప్రధాన దేవత మంత్ర హవనములు, యజుర్వేద పారాయణము

11:30 సిద్ధి బుద్ధి సమేత గణపతి కళ్యాణము

సా.4:30 పంచసూక్త హవనములు, విష్ణు సహస్రనామ పారాయణము

సా.4:30 ప్రదోషపూజ, అవధారయలు, హారతి, మంత్ర పుష్పము, ప్రసాద వితరణ

రా.7:30 అష్టావధానము

బ్ర శ్రీ అష్టకాల విద్యాచరణ్ శర్మ గారిచే

18-06-2026, గురువారము

ఉ. 5:00 సుప్రభాతము, అభిషేకము, అలంకార దర్శనము

8:30 ఆవాహిత దేవతా పూజలు, శాంతి హవనము, శేష హవనములు, జయాదులు, బలిహరణము, మహా పూర్ణాహుతి, మహదాశీర్వచనము, అన్నప్రసాద వితరణ

సా.4:30 లలిత సహస్ర నామ స్తోత్రము, కనకధారా స్తోత్రము, దక్షిణామూర్తి స్తోత్ర పారాయణములు

సా॥ 06:30 హరికథ : బ్ర॥శ్రీ॥ ముప్పవరపు సింహాచల శాస్త్రి గారిచే

19-06-2026, శుక్రవారము

ఉ. 5:00 సుప్రభాతము ఉ॥ 07:00 అష్టోత్తర శత కలశ స్థాపన పూజ (108 కలశాలు)

8:00 శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారిచే మూల విరాట్ మూర్తికి ఫల పంచామృత మహాభిషేకము

బ్ర॥ శ్రీ॥ అష్టకాల విద్యామనోహర్ శర్మ గారిచే గోపుర శిఖరములకు అభిషేకము తదుపరి సమస్త భక్తులచే అభిషేకము సూచన: ధోవతి కట్టుకొని గోచీ పెట్టుకున్న వారికే అభిషేకము చేయు అవకాశం కలదు. (రెడీమేడ్ కుట్టిన ధోతులు కట్టుకొనరాదు

సా.4:00 రథోత్సవము పట్టణ పురవీధులలో

20-06-2026, శనివారము

ఉ.5:00 మహాభిషేకము, అలంకార దర్శనము , 10:00 గురుస్వామి టి.పి. హరిదాసు గారిచే ప్రప్రథముగా మహాపడి పూజ, అయ్యప్ప భక్త సేవా సమాజము వారిచే భజన జరుగును. సాయంత్రము దీపోత్సవము జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.



